ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం మీ వరకు సెం మీ 18 4-00
కంటాక్టు 250 సెం మీ 12 నెలలకు 3-00
కంపెనీ, టెండరు, కోర్టు నోటీసులు 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం మీ. రు 4-00
ప్యానల్స్: క్యాబినెట్ రు. 30/-
కంటాక్టు 120 ప్యానల్స్-12 నెలలు రు. 25/-
(సర్చార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

ఆంధ్రభూమి చందాలు
	భారతీయ ఏజెంటు ద్వారా	నేరుగా	విదేశం ద్వారా
ఒక నెలకు	5-00	5-50	6-40
మూడు నెలలకు	14-28	15-00	17-10
అర సంవత్సరానికి	28-56	31-50	35-00
సంవత్సరానికి	56-00	67-00	75-50

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" బిషిపర్ బాడీ (ఆం ప్ర)

సంపుటి: 13 సంచిక 12 * సికిందరాబాద్ 12—10—1972 గురువారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

అధీనశ్రేణి గుర్తింపుపై చర్చలు పునః ప్రారంభించాలని పాకిస్తాన్ సూచన

రెండుమూడు రోజులలో ప్రతినిధులు సమావేశం కావాలని ప్రతిపాదన

న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (పి టి ఐ)

కొద్దిరోజుల క్రితం ప్రతిష్టంభన ఏర్పడిన అధీన శ్రేణి గుర్తింపు చర్చలను పునః ప్రారంభించాలని పాకిస్తాన్ సూచించింది.

పాకిస్తాన్ సర్వీసెస్ జనరల్ టిక్కా ఖాన్ భారత సైనికదళాల ప్రధానాధికారికి ఒక సందేశం పంపినూ జమ్మూ కాశ్మీర్‌లో అధీన శ్రేణి గుర్తింపు పనిని తక్షణం ప్రారంభించడంకోసం సెంట్రల్ ప్రతినిధులు ఈనెల 18వ తేదీనగాని, 14వ తేదీన సమావేశం కావాలని సూచించినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

భారత ప్రతినిధులు ఎంతగా నచ్చజెప్పుతున్నప్పటికీ పాకిస్తాని ప్రతినిధులు కాలయాపనచేస్తూ, గుర్తింపు పనిలో పతిష్టంభన కలిగించారని మనదేశం పాకిస్తాన్‌ను విమర్శించింది.

జనరల్ మాసెక్‌పాషా, జనరల్ టిక్కా ఖాన్ చేసిన సూచన వివరాలను పాకిస్తాన్ రేడియో వెల్లడించలేదు.

జనరల్ టిక్కా ఖాన్ సందేశం నేటి సాయంత్రం వరకు ఢిల్లీలో అందలేదని అధికార వర్గాలవారు చెప్పారు.

అధీన శ్రేణి గుర్తింపును అంతర్జాతీయ సమన్వయ దేయవద్దని సర్దార్ స్వరణ్ సింగ్ నిన్ననే ఒక ప్రసంగంలో పాకిస్తాన్‌కు హెచ్చరిక చేసారు.

కాశ్మీర్‌లో ఇక కొన్ని చదరపుమైళ్ళ విస్తీర్ణంలో మట్టుకే అధీన శ్రేణి గుర్తింపు జరగవలసి ఉంది.

సుదీర్ఘగతిలో ఉభయ పక్షాల సైనిక ప్రతినిధులు సమావేశమై చర్చలు పునః ప్రారంభించాలని జనరల్ టిక్కా ఖాన్ సూచించినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

విదేశాంగ సర్వీసు ఉద్యోగి ఆత్మహత్య

న్యూఢిల్లీ అక్టోబర్ 11 (పి టి ఐ)

భారత విదేశాంగ సర్వీసు అధికారి కాప్టెన్ వృతదేహం నేటి ఉదయం ఇక్కడి ఎయిర్ వ్యవహారాల హోటల్‌లో ఉరి తాడుతో వేలాడుతూ కన్పించినది.

సింగ్ వయస్సు 49 సంవత్సరాలు. కలర్ (అఫ్ఘానిస్తాన్)లో భారత దౌత్య కార్యాలయంలో పనిచేస్తున్నారు. పోలీసులు ఆయన మృతదేహాన్ని స్వాధీనపరచుకున్నారు. వ్యాధి కారణంగా జీవితాన్ని అంతం చేసుకున్నట్టు ప్రాథమిక కారణం కన్పించినది.

సింగ్ ఉత్తర ప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లా. ఆయనకు భార్య ఒక కుమారుడు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

రాష్ట్రపతి గిరితో హెయిల్ షామ్ చర్చలు

న్యూఢిల్లీ అక్టోబర్ 11 (యు ఎన్ ఐ)

కింగ్ హెయిల్ షామ్ రాష్ట్రపతి శ్రీ వి వి గిరితో విశ్వ అంశాలనుకొని 16 నిమిషాలపాటు గడిపారు.

అనంతరం ఆయన శ్రీనగర్‌కు బయలుదేరి వెళ్ళారు.

పోలీసులు వేధిస్తున్నట్టు ఎమ్.జి.ఆర్. ఫిర్యాదు

మద్రాసు అక్టోబర్ 11 (యు.ఎన్ ఐ)

డి ఎమ్ కే పార్టీనుండి సస్పెండ్ అయిన శ్రీ ఎమ్ జి రామచంద్రన్ వేడుక ప్రకటనలేనూ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితోనూ ఇతర నాయకులతోనూ విరోధాలు ఏర్పడి తాను పార్టీనుండి విడిపోవలసి వచ్చిన సందర్భంగా పోలీసులు తనమీద యాయులను ఏదోవిధ గా చికాకు పరచాలని, వేయత్నిస్తున్నారని మంచిచేయడాయోధించకుండా అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు.

స్వర్గీయ అన్నాదురై స్థాపించిన,నుంచి పార్టీని నియంతృత్వధోరణను డి రక్షించటానికి సత్యాగ్రహం జరుపాలని ఆయన అనుయాయులను కోరారు.

ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత ఒక పదిరోజులలోగా తనపక్ష కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటానని ఆయన నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

వారి క్రమశిక్షణకు రంగరంగా వ్యవహరించారన్న ఆరోపణను ఆయన ఖండించారు.

శ్రీ ఎమ్ జి రామచంద్రన్‌కు మద్దతు పకటనూ ఆయిన అలిముకుల్లన వేలాది స్త్రీలు లాలుకు నేడు అడియార్‌లోని సత్యస్టూడియోస్ వద్ద సమావేశమైనారు.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన శ్రీ ఎమ్ జి రామచంద్రన్‌కు మద్దతు పకటనూ ఆయిన అలిముకుల్లన వేలాది స్త్రీలు లాలుకు నేడు అడియార్‌లోని సత్యస్టూడియోస్ వద్ద సమావేశమైనారు

పంచాంగం

గురువారం, అక్టోబర్ 12

శ్వసిశ్రీ భాద్రపద పరిధావినామ సంవత్సర ఆశ్వయుజ శుక్ల పంచమి రాత్రి గం 1-09 నిం॥ వరకు తదుపరి షష్ఠి జ్యేష్ఠ నక్షత్రములు పూర్తి వర్జ్యం మధ్యాహ్నం గం 12-19 నిం॥ నుండి గం 2-07 నిం॥ వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్క్రీన్‌ప్లేవన్‌కూ క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహనిర్మాణమందు మార్పులకూ, వ్యాపార విషయములకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్క్రీన్‌ప్లేవన్‌కూ బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం:- వేడి బంగారము, స్థాయిలు పెరుగు ధరహెచ్చును ప్రతి జనపనార, నూనెలు, మానె గింజలు యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

గురువారం, 12 అక్టోబర్ 1972

ఏ. ఐ. సి. సి. చర్చల తీరుతెన్నులు

చరిత్రాత్మక నిర్ణయాలకు దారితీసే సమావేశం అని ముందుగా ఘనతర ప్రచారం చేయించుకున్న ఏ. ఐ. సి. సి. సదస్సు అర్భాటంగా జరిగి, పేలవంగా ముగిసింది:- అమాయకులు మినహా తక్కిన వారెవరూ ఆదిప్రచారాన్ని విశ్వసించలేదు:- కాంగ్రెస్‌పార్టి శుభలక్షణాలలో ఆత్మస్తుతి అగ్రగణ్యమైనది:- ప్రతి సమావేశమూ "చరిత్రాత్మకం" అంటూ ముందుగా ప్రచారం చేయిస్తారు:- నేతి బీరకాయ తీర్మానాలను ఆమోదించి విడుదల చేసినా, వాటి మహత్త్వం, సత్యత్వం, అభ్యుదయ పథగతి, కొనిదాడతరంగాదని ప్రకటిస్తారు:- నిష్పాక్షిక పరిశీలకులు సందేహాలను విన్నవించుకున్నా లాభం లేదు.

"ఇందూబాదానగర్"లో (శ్లేషార్థాన్ని గమనించాలి:- స్వర్గీయ ఇందూలాల్ యాజ్ఞిక్ అని బాహ్యార్థం:— శ్రీమతి ఇందిరాగాంధీ, బాబాన్నెహ్రూ నామధేయాలు సైతం స్ఫురిస్తాయి) ఏ.ఐ.సి.సి మాన్య సభ్యులు రెండు రోజులపాటు ధర్మాసనంబందుండి. జాతీయార్థిక వ్యవస్థనూ, దాని సమస్యలను, అకారాది క్షకారాంతం వరకూ చర్చించి, శోధించి, చివరకు అధికార తీర్మానాన్ని స్వల్ప సవరణ లతో ఆమోదించారు:- సవరణలు లాంఛనప్రాయమైనవి:- ప్రగతి బాధాన్ని స్ఫురింపచేసే నగిషీలవంటివి:- మూలతీర్మానాన్ని సవరించడం కాదది:— ప్రగతి "మాటు" చాల లేదని విమర్శించిన వారి మూర్ఖపు తీర్పుదానికి మాత్రమే ఉపకరిస్తాయి:- అ పైన వాటికి విలువలేదు.

అసలు సమస్యల్ని పెదదారి పట్టించిన తర్జనభర్జన ఒకటి నుడిగాలివలె విజృంభించి సభ్యులందర్నీ ఉక్కిరిబిక్కిరి చేసింది:- అధిష్ఠానవర్గంవారు నేర్పుగా సృష్టించిన దుమారం.- వారు ఉద్దేశించిన ప్రయోజనాన్ని నెరవేర్చింది:- శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారికి, శ్రీ ద్వారకాప్రసాద్ గారికి తీవ్రమైన పాలసీ విభేదాలు వచ్చాయన్నారు:- దానితో మొత్తం స్కంధావారంలో తీవ్ర చర్చలు ప్రారంభమైనాయి:- సుబ్రహ్మణ్యంగారు యిటీవలివరకూ ప్లానింగ్ శాఖ మంత్రి:- ఇవాళ పారిశ్రామికోత్పత్తిశాఖ మంత్రి:— రెండింటికీ అవినాభావ సంబంధం ఉంది:— ఐతే, ప్లానింగ్‌శాఖ ప్రతిష్ఠా, అధికారమూ, హోదా, గొప్పవి:— ఆశాఖను సుబ్రహ్మణ్యం గారినుండి తీసివేసి ధార్‌గారికి అప్పగించారు ప్రధాని:- పారిశ్రామిక రంగం పాలసీలో మార్పులు ప్రవేశపెట్టడానికి "జాయింట్ రంగం" విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు జరపాలని శ్రీ సుబ్రహ్మణ్యం వాదన:- మొదట ముసాయిదా తీర్మానం ఆయనే తయారుచేసి, అందులో "జాయింట్ రంగం" ప్రయోగాత్మక పరిస్థితిని జొప్పించారు:- ఆ తరవాత తీర్మానించినా బాధ్యతను తీసుకున్న ధార్ గారు, సుబ్రహ్మణ్యంగారి సూచనలను తీసి పారేసి, 1956 నాటి పారిశ్రామిక విధానాన్నే ఖాయం చెయ్యాలనీ మార్చవలసిన అగత్యం లేదనీ, సూత్రీకరించారు:- వర్ధాని శ్రీమతి గాంధీగారు ధార్‌గారి వాదననే సమర్థించి ఆమోదముద్ర వేశారు.

ఐతే సుబ్రహ్మణ్యంగారికి శృంగభంగం జరిగినట్లేనా:- అంతే నన్నారు —"జాయింట్‌రంగం"ప్రతిపాదన అభ్యుదయవ్యతిరేకమనీ సుబ్రహ్మణ్యంగారు ప్రయివేటు పారిశ్రామిక రంగాన్ని లోపాయికారీగా అభిమానిస్తున్నారనీ, విమర్శలు ప్రారంభమై, ఆయన ప్రగతి దృక్పథాన్ని శంకిస్తూ ప్రసంగాలు చేసేదాకా వ్యవహారం వెళ్ళింది:— తీవ్రవాదులు ఒకరకంగా మాటాడారు:— "రెటిస్టులు" తీవ్రవాదుల్ని విమర్శించారు:— తీవ్ర వాదులలో పక్షి చీలికలు వచ్చాయి:- సుబ్రహ్మణ్యంగారి మనస్సు నొచ్చుకుంది:- తనను ధార్‌గారు చులకన చేసిన మాట యథార్థం:- అభిప్రాయభేదాలు పరాకాష్ఠనందుకున్నాయి.- "1956 నాటి పాలసీని కాలానుగుణంగా మార్చుకుంటూ పోవాలి గాని, నదరు పాత తీర్మానాన్ని అక్షరం మార్చడానికి వీల్లేని భగవద్గీత వలెనో, ఉపనిషత్ సూత్రంవలెనో అరాధిస్తూ కూర్చుంటే ఎలాగని సుబ్రహ్మణ్యంగారి వాదన:- శ్రీమతి గాంధీగారు ధార్‌గారిపాలసీనే బలపరుస్తూ, సుబ్రహ్మణ్యంగారి వాదనతో సూత్రప్రాయంగా ఏకీభవించారు:— నేటి తీర్మానమే ఖాయం అని మొండిగా వాదించడం కూడదన్నారు:- ఐతే ప్రస్తుతానికి అదే ఖాయం అన్నారు

వెరసి గందరగోళం:— అయోమయం:— యీ వివాదమే సభ్యుల మనస్సులను పొగచూచువలె కమ్మేసింది:- వాదోపవాదాలు చెలరేగాయి:- అసలు విషయమేమిటో ఎవరికీ తెలియదు:— సుబ్రహ్మణ్యంగారంటున్న దేమిటో తలా తోకా బోధ పడకండానే ఉడేకాలు పెంచుకున్నారు.

అధిష్ఠానవర్గం వారికి సరిగ్గా అదే కావాలి:- సభ్యులందరూ సేల విడిచి సాముచేస్తే, ఇవాళ దేశాన్ని పీడిస్తున్న ముఖ్యసమస్యల చర్చ వాయిదా పడుతుంది:— రెండు రోజులూ శుష్క సన్యాసాలతో నేర్పుగా గడిపేసి. అధికార తీర్మానాన్ని ఆమోదింప చేస్తే. ఎవరి దారిన వారు చక్కా బోతారు:— ఆ తరవాత యథా ప్రకారం యథేచ్ఛగా కాలక్షేపం చేయవచ్చును.

ఎంచేతంటే, నేటి సమస్యలు మొండిఘటాలు:- వాటిని ఎలా పరిష్కరించాలో అధిష్ఠానవర్గానికి తెలియడం లేదు;- జాతీయార్థికవ్యవస్థ అతి త్వరితంగా కొడిగట్టిపోతున్నది:— దేశం నలుమూలలా అసంతృప్తి:— పాలకవర్గంపట్ల విశ్వాసం సడలిపోతున్నది:- సమస్యలా— తీరవు:- పార్టిలో అవినీతి బ్రహ్మ చెముడు డొంకవలె దట్టంగా వ్యాపించింది:- వెనుకటి అవిభక్త కాంగ్రెస్‌కూ, నేటి అధికారకాంగ్రెస్‌కూ, తేడా హరించింది:- పాత రుగ్మతలు యథాప్రకారం తిరగబెట్టాయి:- పాలసీలను ప్రకటించడమే తప్ప, అవి అమలు జరిగిదీలేదు. పెట్టేదీలేదు అని చిటారు కొమ్మ నాయకులందరికి ఆంతర్యంలో తెలుసును:- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేఠీగారే ఏ. ఐ. సి. సి. సమావేశంలో బాహాటంగా యిలా అన్నారు:- "ముఖ్యమంత్రిగా ఆరుమాసాల అనుభవం మాత్రమే ఉన్నప్పటికీ, ఒక్క విషయాన్ని ధంకా బజాయించి చెప్పగలను:- స్వానుభవంద్వారా నేను తెలుసుకున్నాను;- అవినీతినీ, లంచగొండితనాన్నీ మనం నిర్మూలించలేనంతకాలం మన పాలసీలలో ఒక్కటికూడా అమలుచెయ్యలేము- ఇవాళ మన జాతీయజీవితంలో అన్ని రంగాలలోనూ నైతిక వాతావరణం చాలా అధ్వాన్నంగా ఉంది:— ప్రతి మనిషీ ధనం గుంజుకోవాలని— ఎలాంటి పద్ధతిలోనైనా సరే— తహతహలాడుతున్నాడు:- ఒక నాయకుడు ముఖ్యమంత్రి అయితే, ఆయన కోరుకుంటున్నదేమిటి:— రాసులకురాసులు ధనం సంపాదించి మూటకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు:- తనకే కాకండా, తన కుటుంబంలో నాలుగు తరాలవాళ్ళు హాయిగా అనుభవించడానికి సరిపడినంత ధనం పోగుచేసుకోవాలని చూస్తున్నాడు:- యిలాంటి ధోరణి కొనసాగుతున్నంతకాలం మనల్ని ఎవరూ రక్షించలేరు."

శ్రీ సేఠీగారు వెయ్యేళ్ళపాటు వర్ధిల్లుగాక:- తన పార్టీలోని కల్మషాన్ని నిర్మొహమాటంగా, నిర్భయంగా ప్రకటించారు:- సమావేశంలోని మొత్తం ప్రసంగాలన్నీ ఒక యెత్తు:- సేఠీగారి హెచ్చరిక ఒక యెత్తు:— ఆమాటే ప్రజలందరూ అంటూంటే ఎక్కడికక్కడ చోటా నాయకులతోసహా అందరూ ప్రజల్ని భయపెడుతున్నారు:- ఎందుకొచ్చిన తీర్మానాలు- పోటీపడి అభ్యుదయ నినాదాలను వేలంపాట పాడడం దేనికి:- ఆర్థికరంగం పాలసీ తీర్మానం బండారాన్ని సేఠీగారే బయటపెట్టేశారు:- మర్యాలో ఏదో పొడిచేస్తున్నట్టు పాలసీ విభేదాల చర్చలు:- చిత్తశుద్ధిలేని శివపూజలతో ప్రజల్ని వంచిస్తూ, దబాయిస్తూ, బెదిరిస్తూ, కాలక్షేపం చేస్తున్నారు పాలకులు.

నోట్ల చెలామణీ

(1వ పేజీ తరువాయి)

దగా పట్టుకున్నారు

నమీ వారాలంలో వందరూపాయల దొంగనోట్లు 900 చెలామణిలో ఉన్నాయని రిజర్వుబ్యాంకు నివేదిక తెలుపుతున్నది. 1961-62లో ఒకరూపాయి దొంగనోటు 391 రెండురూపాయల దొంగనోట్లు 607 ఐదురూపాయల దొంగనోట్లు 241, పదిరూపాయల దొంగనోట్లు 678 వందరూపాయలదొంగనోట్లు 277 సర్క్యులేషన్‌లో ఉండగా పట్టుకున్నారు. వీటి మొత్తం విలువ 39290 రూపాయలు

1971-72లోఒకరూపాయి దొంగనోటు 52 రెండురూపాయల దొంగనోటు 102 ఐదురూపాయల దొంగనోటు 168 పదిరూపాయలదొంగనోట్లు 1120 వందరూపాయల దొంగనోట్లు 927 సర్క్యులేషన్‌లో పట్టుకున్నారు వీటి మొత్తం విలువ 104 996 రూపాయలు

వందరూపాయల దొంగనోటు సంఖ్య మూడింతలయినది ఒకరూపాయి దొంగనోట్లసంఖ్య ఎనిమిదింట ఒకవంతుకు రెండురూపాయల దొంగనోట్ల సంఖ్య ఆరింట ఒకవంతుకు తగ్గినది

1960-66లో 2672 దొంగనోటు చెలామణిలోకివగా పట్టుకున్నారు 1969-70లో వెయ్యిరూపాయల దొంగనోటును ఒకదానిని చెలామణిలో పట్టుకున్నారు

పరీవెద్యనాథ్ బాంద్యా మధ్య స్లీపర్‌కోచ్

హైదరాబాద్, అక్టోబర్ 11 (పి టి ఐ)

పర్లీవైద్యనాథ్-బాంద్యా మధ్య 583/584 రైలును 581/585 రైలుతో యీనెల 15వ తేదీనుండి 2 టైర్ స్లీపర్ కోచ్ తగిలియాలని దక్షిణమధ్య రైల్వే నిర్ణయించినది

ఎట్టి షరతులు లేకుండా బంగ్లాదేశ్ గుర్తింపు అవశ్యకత

సమితి జనరల్ అసెంబ్లీలో శ్రీలంక ప్రతినిధి అమర సింఘే ప్రసంగం

న్యూయార్క్, అక్టోబర్ 11 (ఎ పి) ఐక్యరాజ్య సమితిలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇచ్చే సమస్యను యుద్ధభేరీల సమస్యతో ముడి పెట్టరాదని శ్రీ లంక వేడు కోరినది

శ్రీలంక రాయబారి హెచ్ ఎస్ అమరసింఘే సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించేవరకు యుద్ధభేరీలు విడుదలను ఆపివేయడం 1949 జెనీవా ఒప్పందానికి విరుద్ధమనికూడా అన్నారు

యుద్ధబేరీల క్రింద విధ్వంస చేయవలసిన వారిని మినహాయించి మిగతా యుద్ధ భేరీలను విడుదల చేయాలని అమరసింఘే కోరారు పాకిస్తాన్ సైన్యంలో కనీసం 30వేల మంది బెంగాలీలను, పాకిస్తాన్‌లోకల 10 వేల మంది బంగాలీ పౌరులను కూడా పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు.

భారత ఉపఖండంలో శాంతిని స్నేహ సంబంధాలను కాంక్షిస్తూ తాము ఈసూచన చేస్తున్నామని శ్రీ లంక రాయబారితెలిపారు బయటివారి జోక్యంలేకుండా ఉంటే ఈ మూడు దేశాలు పరస్పరం చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకొనగలవని శ్రీలంక భావిస్తున్నదని అమరసింఘే అన్నారు

పాకిస్తాన్ బంగ్లాదేశ్‌లు సద్భావాలు చేసుకొనడం అవసరమని పాకిస్తాన్ బంగాదేశ్‌కు దౌత్యస్థాయిలో పూర్తి పరిగణన ఇవ్వాలని అమరసింఘే కోరారు

భారతావరణంలో అణ్వాయుధ పరీక్షలనుఆపివేసే చైనా ప్రాస్తావనను సమితి అంగీకరించుతూ మూగ్యంలో అణు పరీక్షలు జరిపే అమెరికా సోవియట్ యూనియన్‌లను అరికట్టక పోవడం బాగాలేదని శ్రీ లంక ప్రతినిధి అని పోయపడినారు

భైరతాబాద్ చౌక దుకాణం యజమాని అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 11

భైరతాబాద్‌లోని ఒక చౌకదుకాణంపై సివిల్ సప్లయ్ శాఖ విజిలెన్స్ విభాగం అధికారులు దాడి జరిపి దుకాణం లాగనని అరెస్టు చేసారు

దొంగ లెక్కలు బాసున్నట్టు, కారు లున్న వినియోగదారులకు దక్కెర నియ్యం తక్కువ తూకంతో విక్రయిస్తున్నట్టు, బాకు మార్కెటు చేసున్నట్టు ఇంకా అనేక ఆరోపణలు ఈ దుకాణదారునిపై విచారణలు వచ్చినవి విజిలెన్స్ సెల్ సూపరింటెండెంటు శ్రీ శ్రీ గుడుసూరరావు చెప్పారు

ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌లో దసరా మేలా

హైదరాబాద్, అక్టోబర్ 11

గత సంవత్సరం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో "దసరామేలా" విజయవంతంగా జరిపారు ఈకార్యక్రమాలు అంతనగరాలలోనివేలాది ప్రజలను ఆకర్షించాయి. ఇదేరీతిగా ప్రతి సంవత్సర దసరామేలా కార్యక్రమాలను ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యానజరుపుతారనీ జనతనగరాలలోని సాంస్కృతిక సంస్థలు ఈనెల 17వ తేదీన జరిపే "దసరామేలా" కార్యక్రమాలలో పాల్గొనాలనీ, ఆట్టిసంస్థలు ఈనెల 14వ తేదీలోగా మొదరమ్‌జాహీ రోడ్ పాతంలోని ఎగ్జిబిషన్ సొసైటీలో తమ కార్యక్రమాలను నమోదు చేయించుకోవాలనీ, సంయుక్త కార్యదర్శి శ్రీ రంజిత్ సింగ్ ప్రకటించారు.

విదేశీ సహాయం క్రమంగా తగ్గుదల

న్యూఢిల్లీ అక్టోబర్ 11 (యు ఎన్.ఐ)

మూడవ పథకాలలో తీసుకున్న విదేశీ సహాయాన్ని సగంమేర తగ్గించాలనే నాలుగవ పథకాల లక్ష్యాన్ని సాధించే సూచన కనిపిస్తున్నది

మూడవ పథకాలలో సుమారు 4వేల కోట్ల రూపాయలమేర విదేశీ సహాయం పొందగా, ప్రస్తుత పథకాలలో ఆ మొత్తం 1600 కోట్ల రూపాయలు ఉండగలదని ప్రస్తుత అంచనాల ప్రకారం తెలుస్తున్నది

విదేశాలనుండి వలుదేశాలలో కూడిన సంస్థలనుండి భారతదేశానికి లభించిన సహాయం గత ఐదేళ్లలోనూ క్రమంగా తగ్గుతూ వచ్చింది 1968-69లో 902 కోట్ల 80 లక్షల రూపాయల మేర విదేశీ సహాయం లభించగా. 1972-73లో ఆ మొత్తం 600 కోట్లకు తగ్గవచ్చునని భావిస్తున్నారు

ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనాటికి ప్రభుత్వం బాకీఉన్న మొత్తం6602 కోట్ల రూపాయలు దీనిలో సహాయ సంస్థదేశాలకు ఇవ్వవలసినది సుమారు 6084 కోట్ల రూపాయల మేర ఉన్నది

దిగుమతి చేసుకొనేందుకు స్వదేశంలోనే ఉత్పత్తి పెంచడం, ఎగుమతులు పెంచడం మొదలైన చర్యలు తీసుకుంటున్నారు

మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ కమిషన్ రాష్ట్ర పర్యటన పూర్తి

హైదరాబాదు అక్టోబర్ 11 (పి టి ఐ)

గిరిజన సంక్షేమ కార్యక్రమాల సూచనకు మూడు సంవత్సరాల క్రితం మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ తన పరిశీలనపూర్తి చేసి, ప్రస్తుతం నివేదిక రూపొందిస్తున్నది.

ఐదేళ్లలో కార్యాలు జరిగిన సందర్భంలో ఏర్పాటైన ఆ కమిషన్ ఈ సంవత్సరం డిసెంబరు 31వ తేదీలోగా నివేదిక సమర్పించవలసిన్నది

ఆంధ్ర ప్రదేశ్ లో ఐదురోజులపాటు ఆ కమిషన్ పర్యటించింది రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో పర్యటించి గిరిజన సంక్షేమ కార్యక్రమాలను ఆ కమిషన్ పరిశీలించింది

నిధులు అందగానే జాతీయ రహదారిలో సంచార గస్తీదళం

ఇన్‌స్పెక్టర్ జనరల్ వెల్లడి

(ఆంధ్రభూమి విలేకరి)

నూజివీడు అక్టోబర్ 11

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బి. ఎస్ కృష్ణారావు ఇటీవల విజయవాడ వెళ్లేటప్పుడు అగారు నిధుల కొరత వల్ల జాతీయ రహదారిలో సంచార గస్తీదళం ఏర్పాటును అమలు జరపలేక పోతున్నట్టు ఆయన చెప్పారు నిధులు అందగానే ఈ గస్తీ దళాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన తెలియ చేసారు శాంతి భద్రతల పరిస్థితి గురించి ఆయన సూర్యాపేట డిప్యూటీపోలీసు సూపరింటెండెంటితో చర్చించారు

స్మారక చిహ్నంపై వివాదం తగదని లక్ష్మీనారాయణ హితవు

హైదరాబాద్ అక్టోబర్ 11

గన్‌పార్క్‌లోనూ కాకతీయ వద్ద ఏర్పాటుచేయబోయే అలంగాబామృతవీరుల స్మారక చిహ్నం నిర్మాణాలు ఒకేరకంగా ఉండాలంటూ సికింద్రాబాద్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు చేసిన ప్రకటనపట్ల నిరాసక్తత వ్యక్తపరచారు నగర మాజీమేయర్ శ్రీ ఎస్ లక్ష్మీనారాయణ నిన్న ఒక పత్రికా ప్రకటనలో ఆశ్చర్యం వ్యక్తం చేసారు

నా సమీపకి తెలంగాణా మంత్రులు, కాసాన సభ్యులతోకూడిన కమిటీ ఈ రెండు స్థలాలను పరిశీలించి సమానాలు ఉండాలని నిర్ణయించినదని, దీనిని విజ్ఞాపనపరమైన సమస్యగా తయారుచేయరాదని ఆయన కోరారు

మృతవీరుల స్మారక చిహ్నాలను వెంటనే నెలకొల్పే విధంగా ప్రభుత్వంతోనూ నగర కార్పొరేషన్‌తోనూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు

ముల్కీ నిబంధనలపై పరిశీలనకు త్వరలో మంత్రివర్గ సమావేశం

కర్నూలు, అక్టోబర్ 11 (యు ఎన్ ఐ)

ముల్కీ నిబంధనల గురించి చర్చించే నిమిత్తం రాష్ట్ర మంత్రివర్గం త్వరలోసమావేశమవుతుంది

ముల్కీ నిబంధనలు తొలగాయని ఇటీవల సుప్రీం కోర్టు ప్రకటించినది సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించుతున్నదని ఆర్థికమంత్రి అనగాని భగవంతరావు నిన్న తెలిపారు

ముల్కీ నిబంధనలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పువల్ల రాష్ట్ర ప్రజలలో కొంత ఆందోళన వ్యక్తమైనదనని తాము ఈ విషయమై తమ వ్యక్తిగత అభిప్రాయాలను తెలుపుతూ, వచ్చినికి లేఖ వ్రాశామని, వచ్చిన సమాధానం కోసం ఎదురు చూస్తున్నామని ఆర్థిక మంత్రి తెలిపారు

సర్వీసులలో 2:1 నిష్పత్తికి భంగంరాకుండా ఆర్డినెన్సు

కేంద్రానికి ప్రజా పార్టీ కార్యవర్గం అభ్యర్థన

రాజమండ్రి అక్టోబరు 11 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతర్వాత ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఉద్యోగాలు 2:1 నిష్పత్తిలో ఉండాలంటూ ప్రాంతీయ సంఘం ఆమోదించిన నిబంధనల మేరకు సెక్రటేరియట్ ఆఫీసులు, హెడ్స్‌ఆఫ్ డిపార్టుమెంటుల కార్యాలయాల సిబ్బంది విషయంలో సుప్రీంకోర్టు తీర్పునర్థించరాదని రాష్ట్రపతి ఆర్డినెన్సు జారీచేయాలనియాంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గం ఈనెల 8న విజయవాడలో ఆమోదించిన తీర్మానాన్ని నేడిక్కడ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎ బి వాసేశ్వరరావు విడుదలచేసారు

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడానికి ప్రజాస్వామిక, శాంతంగా కొనసాగడానికి ప్రధాని, భారతప్రభుత్వం సుప్రీంకోర్టు పలహాను పాటించి తీర్పునర్థించవు విషయములో సైవిధంగా స్పష్టీకరణ చేయాలని తీర్మానం కోరింది

సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు

ప్రజాసమితి అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్, హైదరాబాదు నగరాన్ని స్వేచ్ఛా మండలం చేయాలంటూ పొట్టిశ్రీరాములు డెమోక్రాటిక్ ఫ్రంటు సభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి చేసిన సూచన అచరణ సార్థం కానందువలన పోస్టాన్నదమన సూచనమని కుదరకపు మనస్తత్వాన్ని ప్రదర్శిస్తున్నదని తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి నేడు విమర్శించినట్టు యు ఎన్ ఐ. తెలుపుతున్నది

స్వేచ్ఛామండలం రెండు స్వతంత్ర రాజ్యాలమధ్య ఉండబోదని ఒకేదేశంలోని రెండురాష్ట్రాలమధ్య కాదని అయన అన్నారు

ఆంధ్ర-తెలంగాణాలు రెండు ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పరచుకోవడం ఇప్పుడు మిగిలిన ఒకేఒక మార్గమని ఆయన అన్నారు

విద్యార్థి నాయకుల హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు జరిగిన ఒప్పందాలను సవాలు చేసి చిక్కులుతెచ్చి పెట్టింది కూడా ఆంధ్ర సోదరులేనని, ఇప్పటికి కూడా సుప్రీంకోర్టు తీర్పును అంగీకరించకుండా దుర్బుద్ధితో లేనిపోని చిక్కులు తెచ్చిపెడుతున్నారని నగరంలోని అరుణాలయం విద్యార్థి నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు తీర్పు అమలుకాకుండా ఏమాత్రం ఆలస్యమైనదీనా రాగల పరిణామాలకు వారేబాధ్యతవహించవలసివస్తుందని వి ద్యార్థి నాయకులు హెచ్చరించారు.

అక్టోబరు చివరివారంలో తెలంగాణ ప్రాంత విద్యార్థి సదస్సు జరుపడానికి సన్నాహాలు సాగుతున్నట్టు ప్రకటనలో తెలియజేసారు

శ్రీయుతులు ఎన్ రాఘవరెడ్డి, కె ప్రభాకరరెడ్డి, నందకిశోర్ సింగ్, వి జి ప్రసాద్, ఎన్. శేఖర్‌రెడ్డి, కె మీ, రెడ్డి రాములు ప్రకటనపై సంతకాలుచేసారు

పౌర సంఘం అభ్యర్థన

సికింద్రాబాదు పౌరసంఘం పధాన కార్యదర్శి శ్రీ ఎ సర్దార్‌సింగ్ ఒక ప్రకటనలోనూ కాంగ్రెసుపార్టి అధికారంలోనికి వస్తే ముల్కీ నిబంధనలను అమలుపరచగలదని ఎన్నికలప్పుడుచేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొనగలదని ఎన్ని విశ్వాసాన్ని ప్రకటించారు. ఇప్పుడునాయకులు సుప్రీం కోర్టు తీర్పును దురదృష్టకరమైన అమలు పరచాలని విజ్ఞప్తి చేసారు.

నిరుద్యోగ యువజన ప్రకట అధ్యక్షుడు శ్రీ పి సూర్యప్రకాశరావు ముఖ్య మంత్రి తీర్పుపై వ్యాఖ్యానించిన ప్రకటనకు హర్షం తెలిపారు

యూనివర్సిటీ ఉద్యోగాలకు కొందరు బాసు ముల్కీలను నియామకాలు చేసిన ఉదంతాలపై విద్యార్థి నాయకుడు శ్రీ డి కాశీదాస్ (విజాం కాలేజి) తదితరులు తాత్కాలిక వైస్ చాన్సిలరికు ఒక మెమొరాండం సమర్పించారు

రాష్ట్రాలిక వైస్‌చాన్సిలర్ శ్రీ రామామణిరావు తెలంగాణఅభ్యర్థుల పాట్కులకు తంగం కలుగకుండా చూడగలనని హామీ ఇచ్చారు.

ధరలు అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యం

సికింద్రాబాద్ సభలో వివిధ పక్షాల నాయకుల విమర్శ

సికింద్రాబాద్, అక్టోబర్ 11

ధరల పెరుగుదలను అదుపు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని నిన్న ఇక్కడ అంజలీటాకీసులో ఏర్పాటుయిన బహిరంగసభలో పలువురు వక్తలు తీవ్రంగా విమర్శించారు

ధరల పెరుగుదల నిరోధక అఖిలపక్ష కార్యాచరణ సమితి ఏర్పాటు చేసిన ఈ సభలో మార్కెటింగ్‌సూపర్వైజర్ నగరశాఖ కార్యదర్శి శ్రీ ఎన్ వి భాస్కరరావు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కె. ఎల్ మహేంద్ర రిపబ్లికన్‌పార్టి నాయకులు శ్రీమతి జి ఉజ్జీరాయి సోషలిస్టు నాయకుడు శ్రీ కేశరీసింగ్ లస్కరీ కార్మికనాయకుడు శ్రీ ఎస్ కొండమూరి తదితరులు ప్రసంగించారు

గిట్టుబాటుధరకైనా అధిక ధరల అరికట్టడానికి ప్రభుత్వం చర్య గైకొనక పోయినట్లయితే సమిష్టిగా ప్రజాందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు

ఎమ్. ఐ. ఆర్. ఫిర్యాదు

(1వ పేజీ తరువాయి)

డిప్యూటీ జైర్మన్ పదవినుండి పదోంగ సస్పెండు శ్రీ రామచంద్రన్ నేడు ప్రకటించారు అయితే శాసన సభ్యత్వాన్ని మాత్రం కొనసాగిస్తానని ఆయన చెప్పారు

డి ఎమ్ కె పార్టి వ్యవస్థాపకులలో ఒకరు విధానసభ స్పీకరు శ్రీవేలాయుధన్ నేడు శ్రీ రామచంద్రన్‌ను కలుసుకొని సమాచారం అరగంటసేపు సద్భావపూర్వకంగా మాట్లాడారు అయితే ఆయన చర్చించిన విషయాలను గురించి వివరాలు మాత్రం ఆయన తెలియజేయలేదు

శ్రీ కరుణానిధి నేడు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ పార్టి ప్రయోజనాల దృష్ట్యా శ్రీ రామచంద్రన్‌ను సస్పెండ్ చేయటం అనివార్యమైందనీ, అధికారంలోని పార్టి సభ్యులు తమ ఆస్తుల వివరాలు తెలియజేయాలనే విషయంలో పార్టి ఆదేశాలు పట్టుదలతో ఉన్నారనీ, ఈ విషయాన్ని గురించి పార్టి కార్యవర్గ సమావేశంలో రేపు చర్చిస్తామనీ చెప్పారు

శ్రీ రామచంద్రన్‌పై తీసుకున్న చర్య పరిణామం పార్టి ప్రయోజనాలకు ఇబ్బందికరమైనదనీ శ్రీ రామచంద్రన్ నేడు ప్రకటించారు అయితే శాసన సభ్యత్వాన్ని మాత్రం కొనసాగిస్తానని ఆయన చెప్పారు

డి ఎమ్ కె పార్టి వ్యవస్థాపకులలో ఒకరు విధానసభ స్పీకరు శ్రీవేలాయుధన్ నేడు శ్రీ రామచంద్రన్‌ను కలుసుకొని సుమారు అరగంటసేపు సద్భావపూర్వకంగా మాట్లాడారు అయితే ఆయన చర్చించిన విషయాలను గురించి వివరాలు మాత్రం ఆయన తెలియజేయలేదు

శ్రీ కరుణానిధి నేడు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ పార్టి ప్రయోజనాల దృష్ట్యా శ్రీ రామచంద్రన్‌ను సస్పెండ్ చేయటం అనివార్యమైందనీ, అధికారంలోని పార్టి సభ్యులు తమ ఆస్తుల వివరాలు తెలియజేయాలనే విషయంలో పార్టి ఆదేశాలు పట్టుదలతో ఉన్నారనీ, ఈ విషయాన్ని గురించి పార్టి కార్యవర్గ సమావేశంలో రేపు చర్చిస్తామనీ చెప్పారు

శ్రీ రామచంద్రన్‌పై తీసుకున్న చర్య పరిణామం పార్టి ప్రయోజనాలకు ఇబ్బందికరమైనదనీ ఎన్నికలకు ముందు భావించిన సమస్యలు పోలేదనీ శ్రీ కరుణానిధి అన్నారు.

పార్టిగౌరవాన్ని విశ్వాసాన్నీ శ్రీ రామచంద్రన్ అభిమానుల సంఘాలు పోటీ పార్టిగా వ్యవహరిస్తున్నాయని శ్రీ కరుణానిధి అన్నారు.

నవంబర్ శనివారం కార్యవర్గ సమావేశం జరగనుండగా తొందరపడి ఈ చర్య ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించగా ఇటీవల 31 మంది కార్యవర్గ సభ్యులలోకూడా 26 మంది ఈ విషయాన్నిగురించి పట్టుపట్టారని ఆయన అన్నారు

ఎన్నికల సమయంలో పార్టికి ఎంతగానో ఉపయోగించిన ఈ అభిమాన సంఘాలు పోటీ పార్టిగా వ్యవహరిస్తున్నాయనటంలో అర్థంలేదనీ, ఇంతవరకూ ఏ నాయకుడూ ఈ విషయాన్ని గ

మెకానికల్ సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా ఫలితాలు

HYDERABAD, Oct. 11

The following are the Roll numbers of the candidates who are provisionally declared successful at the Final Year Government Examinations for 2-year Diploma Courses in Engineering conducted by the State Board of Technical Education and Training, Andhra Pradesh Hyderabad in July 1972.

Mechanical Engineering (Drafting and Design)

FIRST CLASS

The first two names are in order of merit and rest of the Roll numbers are in their serial order

Mr. P. Narender bearing Roll No. 201 from Government Polytechnic, Hyderabad.

Mr. M. Jithendra Rao bearing Roll No. 200 from Government Polytechnic Hyderabad.

196 97 99

203 05 06 07 08 09 10 11 15 16 17 19 and 21

SECOND CLASS

202 18 20 25 26 28 29 30 and 361

FAILED IN ONE SUBJECT ONLY

THEORY OF MECHANICS: 204 22 and 23.

WORKSHOP TECHNOLOGY: 212 only.

WORKSHOP PRACTICE: 227 only

FAILED IN TWO SUBJECTS

Fluid Mechanics and Fluid Drive and Theory of Mechanics: 224 only.

Mechanical Engineering (Machine Shop Technology)

FIRST CLASS

The first three names are in order of merit and rest of the Roll Nos are in their serial order.

Mr D Sreenivasa Rao bearing Roll No 96 from Andhra Polytechnic Kakinada.

Mr. J. Zacharis bearing Roll No. 68 from Andhra Polytechnic Kakinada.

Mr. K. Kumar Raja bearing Roll No 72 from Andhra Polytechnic Kakinada.

58 59 62 63 67 69 70 74 76 78 85 88 89 92 97 99

101 02 03 and 07

SECOND CLASS

164 65 71 75 77 79 80 82 83 84 87 91 93 95 98

104 05 06 08 10 and 11.

FAILED IN ONE SUBJECT ONLY

FLUID MECHANICS AND FLUID DRIVE: 60 and 73

WORKSHOP TECHNOLOGY: 81 only.

PROCESSING AND ESTIMATING: 109 only.

No candidate has failed in two subjects.

Electrical Engineering

FIRST CLASS

The first three names are in order of merit and rest of the Roll Nos. are in their serial order.

Mr. P. Kumar Dass Roll No. 231 from Government Polytechnic, Hyderabad.

Mr. S. Manohar Singh B. Jethra bearing Roll No. 241 from Government Polytechnic Hyderabad.

Mr. V. Pentaiah bearing Roll No. 233 from Government Polytechnic, Hyderabad.

113 14 16 22

232 34 36 38 39 42 47 60 67 and 68

SECOND CLASS

115 17 18 19 20 21 23 25 29

237 40 43 44 45 48 50 51 53 54 55 58 59 63 and 66

FAILED IN ONE SUBJECT ONLY

A.C. MACHINES 252 and 257

ELECTRICAL POWER: 112 261 and 265

ELECTRICAL TROUBLE SHOORTING & REPAIRS: 168 only.

FAILED IN TWO SUBJECTS

AC MACHINES AND ELECTRICAL POWER 264 only.

Civil Engineering

FIRST CLASS

The first three names are in order of merit and rest of the Roll Nos are in their serial order.

Mir Hamid Ali bearing Roll No. 288 from Government Polytechnic Hyderabad.

Md. Mazher Iqbal Siddiqui bearing Roll No. 306 from Government Polytechnic Hyderabad.

V. Sadanandam bearing Roll No. 290 from Government Polytechnic, Hyderabad.

279 81 86 and 89.

SECOND CLASS

131 32 33 35

271 73 78 84 85 91 92 93 94 97 98

301 04 05 07 09

FAILED IN ONE SUBJECT ONLY

MECHANICS OF STRUCTURES: 270 72 77 80 95 and 300.

CONSTRUCTION TECHNOLOGY-II 296 only.

PUBLIC HEALTH ENGINEERING: 130 34 67

283 87

CIVIL ENGINEERING DRAWING: 310 only.

FAILED IN TWO SUBJECTS

MECHANICS OF STRUCTURE AND CONSTRUCTION TECHNOLOGY-I 274 76 and 302

CONSTRUCTION TECHNOLOGY-I AND PUBLIC HEALTH ENGINEERING 308 only

CONSTRUCTION TECHNOLOGY-II AND SURVEY-II 299 only

SURVEY-II AND PUBLIC HEALTH ENGINEERING 275 only

Auto-Engineering

FIRST CLASS

The first three names are in order of merit and rest of the Roll Nos. are in their serial order

Mr. G. Veera Raju bearing Roll No. 156 from Andhra Polytechnic Kakinada.

Mr. U. Derasya bearing Roll No 140 from Andhra Polytechnic Kakinada.

Mr. Ch. Bhaskara Rao, bearing Roll No. 138 from Andhra Polytechnic, Kakinada.

137 39 41 44 47 48 49 51 52 53 64

312 13 14 15 16 27 42 and 48

SECOND CLASS

142 45 46 50 54 60 61 71

317 19 20 21 23 24 25 28 29 32 33 36 39 43 44 45 46 and 47

FAILED IN ONE SUBJECT ONLY

AUTO ENGINEERING-I 330 31 35 37 38 40 41 50 51 52 53 54 55 56 and 57

AUTO ELECTRICAL EQUIPMENT 157 only.

FAILED IN TWO SUBJECTS

HYDRAULICS AND FLUID MECHANICS AND AUTO ELECTRICAL EQUIPMENT 170 only.

AUTO ENGINEERING-I AND AUTO ELECTRICAL EQUIPMENT 143 only

AUTO ENGINEERING-II AND AUTO ELECTRICAL EQUIPMENT 172 only

AUTO ENGINEERING-I and AUTO ENGINEERING-III 322 and 349.

The results of the candidates bearing the following Roll Nos. are withheld as they have to pay the dues

198

213 14 35 46 56 62 82

303 18 26 and 34

The results of the candidates bearing the following Roll Nos. are withheld as they have not passed their first year examination.

61 311 and 159.

The result of Roll No. 249 is cancelled for having resorted to malpractice.

The candidates of the above examinations who are declared failed in One or Two Subjects are allowed to re-appear in the same subject or subjects as the case may be at the subsequent examination(s)

The provisional certificate may please be had from the Principal concerned on payment of prescribed fees.

The Memo of marks may be had from the Principal concerned after October 20.

Civil Engg: results

HYDERABAD, Oct. 11.

The following are the Roll Numbers of the candidates who are provisionally declared successful at the Final Year Government Examinations for 3-Year Diploma Course, in Civil Engineering conducted by the State Board of Technical Education and Training Andhra Pradesh, Hyderabad in July, 1972.

Diploma in Civil Engineering

FIRST CLASS

The following three names are in order of merit and rest of the Roll Numbers in their serial order:

Md. Sayeedur Rahiman, bearing Roll No. 1820 from I.N Polytechnic, Hyderabad.

G. Kanaka Devi bearing Roll No. 1860 from K.N. Polytechnic for women, Hyderabad.

Syed Hussain, bearing Roll No. 841 from Government Polytechnic, Guntur.

744 57 65 72 87.

832 36 38 39 40 54.

1793 96.

1824 58 62 70 76 82 and 2137.

SECOND CLASS

713 14 15 18 21 22 25 29 40 43 45 47 48 49 54 55 58 61 63 64 66 69 73 74 76 77 78 79 80 82 84 85 88 92 97.

801 02 10 11 12 13 14 15 17 24 28 31 34 35 42 45 47 50 52 56 57 62

1292 (1008-P) 1295.

1303 06 07 08 09 11 13 14 16 18 19 20 24 25 27.

1792 95 97 98 99.

1800 01 02 04 05 06 07 08 09 10 11 12 15 16 18 21 23 26 27 29 30 31 32 33 34 35 37 39 40 41 42 46 47 49 50 51 53 54 55 68 74 75 83 85 89 93

1903 07 08 09 10 11 12 13 18 19 23 26 27 28 29 30 31 32 33 34 35 36 37.

2118 22 28 29 33 34 35 36 39 41 43 45 46 52 54 74 83 84 and 85.

The candidates bearing the following Roll Numbers have failed in One or Two subjects and they are allowed to reappear in the same subject(s) at the subsequent Examination/Examinations.

FAILED IN ONE SUBJECT ONLY

BUILDING MATERIALS AND CONSTRUCTION

767 844.

1814 22 and 52.

STRENGTH OF MATERIALS AND THEORY OF STRUCTURES

716 17 33 46 51 70

806 25 34.

1299.

1302 05 23.

1856 67 69 72 78.

1901.

2120 32 44 and 55.

HYDRAULICS AND IRRIGATION

741 83

809

1803 13 17 36 38 48 63 86 87 88 and 1924.

HIGHWAYS AND RAILWAYS

759 60 86 90.

807 43

1845 92

1905 15 and 2123.

SANITARY ENGINEERING

1917 only.

SURVLY (THEORY)

858 and 1898.

ESTIMATING

733.

821.

1825 64 and 99.

CIVIL ENGINEERING DRAWING

1296 97.

1301 10 15 17 and 2117.

SURVEYING AND PLOTTING

1828 only.

HYDRAULICS & STRENGTH OF MATERIALS LABORATORY

2131 only.

FAILED IN TWO SUBJECTS

Building Materials and Construction and Strength of Materials and Theory of Structures: 768 and 1865.

Building Materials and Construction and Hydraulics and Irrigation: 737 and 1819.

Building Materials and Construction and Estimating: 1900 only.

Strength of Materials and Theory of Structures and Hydraulics and Irrigation: 750 805 822 1880 2147 and 2151.

Strength of Materials and Theory of Structures and High Ways and Railways: 756 781 1871 1877 and 1879.

Strength of Materials and Theory of Structures and Sanitary Engineering: 738 only.

Strength of Materials and Theory of Structures and Survey (Theory): 1897 only.

Strength of Materials and Theory of Structures and Estimating: 727 816 820 853 1859 1861 1866 1895 and 1896.

Strength of Materials and Theory of Structures and Civil Engineering Drawing: 1322 only.

Strength of Materials and Theory of Structures and Surveying and Plotting: 1916 only.

Hydraulics and Irrigation and Highways and Railways: 837 and 1843.

Hydraulics and Irrigation and Survey (Theory): 803 only.

Hydraulics and Irrigation and Estimating: 730 only.

Hydraulics and Irrigation and Surveying and Plotting: 736 only.

Highways and Railways and Sanitary Engineering: 762 only.

Highways and Railways and Estimating: 793 848 and 1929.

Civil Engineering Drawing and Hydraulics and Strength of Materials Laboratory: 1300 2130 2138 and 2142.

The result of the candidate bearing Roll No. 1794 is with-held for non-payment of dues.

The Provisional Pass Certificates may be had from the Principals concerned after payment of the prescribed fee and the Memo of marks may be obtained from the Principals concerned after October 20 paying the prescribed fee.

హైదరాబాద్ గన్‌పార్క్‌వద్ద ఏర్పాటుచేయనున్న తెలంగాణా మృతయోధుల స్మారక చిహ్నం. ఈ చిహ్నం నమూనాను శ్రీ ఎ. యాదగిరిరావు రూపొందించారు.

సాంఘిక ఆర్థిక లక్ష్యాలను స్పష్టంగా నిర్వహించిన ఎ.ఐ.సి.సి. సభలు

గాంధీనగర్, అక్టోబర్ 11 (పి టి ఐ)

గాంధీనగర్‌లో నిన్న ముగిసిన ఎ ఐ సి సి సమావేశం కాంగ్రెస్‌పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టిస్తున్నది ఈసమావేశంలో పార్టీ ఆర్థిక సాంఘిక లక్ష్యాలను ఎక్కువ స్పష్టంగా వివరించడం జరిగినది

గాంధినగర్ ఎ ఐ సి సి సమావేశంలో ఆర్థిక విధానానికి సంబంధించిన అంశాలను రెండు రోజులపాటు తుమ్నంగా చర్చించినది

వివిధరంగాలలో ప్రభుత్వం సమర్థంగా పనిచేయడం లేదన్న అసంతృప్తిని పార్టీలోని అభ్యుదయవాదులు వ్యక్తం చేశారు పార్టీ ఆర్థిక విధాన తీర్మానంలో వారు తమ భావాలను కొన్నింటిని చేర్చుకగలిగారు. ఉత్పత్తి విషయంలో ప్రైవేటు పరిశ్రమపై ప్రభుత్వం అచ్చితంగా కంట్రోలు చేయాలని పంపకం వ్యవస్థను క్రమబద్ధం చేయాలని వారు సూచించారు ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్ నాయకత్వం ఆమోదించినది.

కాంగ్రెస్ వ్యవస్థలో మార్పులుతేవలసిన అవశ్యకతను పలువురు గుర్తించారు సాంఘిక ఆర్థిక మార్పులుతేవడంలో పార్టీని సాధనంగాతయారుచేయాలనివారు ఆకాంక్షించారు. పార్టీలోని ఒకవర్గం ఆహార ధాన్యాలనేగాక మరికొన్ని జీవితావసర వస్తువులతోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరినది. ఆహార ధాన్యాలతోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టవలసివున్నది దీని విషయంలో తూనికలు కొలతలు అమలుకు కాలపరిమితితో కూడుకున్న కార్యక్రమాన్ని అమలుపరచడంలోను రాష్ట్రాల ముఖ్యమంత్రుల అభిప్రాయాలను గమనిం చవలసి ఉన్నది వట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని విధించడానికి కాంగ్రెస్ పార్టీ మరికొంత వ్యవధి కోరుతున్నది.

15నుండి నగరంలో ఆరోగ్య వైద్య నిపుణుల సదస్సు

హైదరాబాద్ అక్టోబర్ 11

ప్రజలకు వైద్య ఆరోగ్య సౌకర్యాలను ఇనుమడింప జేయడానికై ప్రభుత్వము స్వచ్ఛందసంస్థలు సమన్వయ భావంతో పనిచేయడానికిగాను తగునిర్ణయాలను తీసుకొనే నిమిత్తం ఈనెల 15వ తేదీనుండి నాలుగురోజులపాటు జరిగే సదస్సుకు ఐదు వందలమంది వైద్యఆరోగ్యనిపుణులు హాజరవుతున్నారు

వైద్య ఆరోగ్యసౌకర్యాలను పెంపొందించడానికి ప్రభుత్వము స్వచ్ఛందసంస్థలు కలిసి పనిచేసే విధానాలను గురించి ఈ సదస్సులో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ఇబ్రాహీంఅలీ అన్సారీ ప్రసంగించారు

ఖైరతాబాదులోని ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూషన్ భవనంలో జరిగే ఈ సదస్సుకు ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు శనివారం 15వతేదీ సాయంత్రం 5-30గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబనియంత్రణశాఖ ఉపమంత్రి ఎ కె కక్కూ అధ్యక్షతవహించుతారు. రాష్ట్రఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సి హెచ్ దేవానందరావు స్వాగతవచనం చేస్తారు ఈసదస్సు సందర్భంగా ఏర్పాటు చేసే ప్రదర్శనలో ఆస్పత్రులకు సామగ్రిని సరఫరాచేసేపరిశ్రమలు పాల్గొంటున్నాయి

నిజామాబాద్ గంజ్‌లో వ్యాపార స్తబ్దత

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 11

రాష్ట్రంలోని పెద్ద మార్కెట్లలో హైదరాబాద్ తర్వాత నిజామాబాద్ గాంధీ గంజ్‌కు ద్వితీయం స్థానం లభిస్తుంది నిజామాబాద్ జిల్లానుండియేకాకుండా ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లానుండి ఈ గంజ్‌కు సరుకులుతీసుకువస్తారు ముఖ్యంగా ఈ మార్కెట్లోకి వరిధాన్యం, మొక్కజొన్నలు, పసుపు, చింతపండుసంటి సరుకులు వస్తుంటాయి

1970-71 లో ఈ మార్కెట్లోకివచ్చిన సరుకుల విలువ 16 కోట్ల రూపాయలు 1971-72 సంవత్సరంలో ఇది పదికోట్ల రూపాయలకు పడిపోయినది పోతే ఈ సంవత్సరం 7 కోట్ల రూపాయలకు మించి సరుకు రాదని అందనావేస్తున్నారు

ఈ స్థితికి ప్రధానకారణం అనావృష్టి దృష్ట్యా పంటలు లేకపోవడం.

బంజారాహిల్స్ - బస్తీ కమిటీ

హైదరాబాద్, అక్టోబర్ 11

బంజారాహిల్స్, సుఖదేవ్‌నగర్ బస్తీ కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఈక్రింది వారు ఎన్నికైనారు:

శ్రీయుతులు బి మైసయ్య (అధ్యక్షుడు) శ్రీ రాములు (ఉపాధ్యక్షుడు) ఎన్ సుంకయ్య, ఎం. రాజారెడ్డి (కార్యదర్శులు జి తూమయ్య, పోలాసా సంయుక్తకార్యదర్శులు) ఎం మోహనరెడ్డి (ఆర్గనైజింగ్ కార్యదర్శి).

ఐ. టి. ఆర్, ధర్మవరము పట్టుచీరలు
మొదలగు సమ్మోహమైన పట్టుపరికరాలు లభించును
కేంద్రము
కె. రాజయ్య
(గద్వాల్ చీరలు)
కోఠి సులాన్‌బజార్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్
ఫోన్ (వాయు): 41207 టెలిగ్రామ్: 26070
(A.A.)

దసరాకు అధునాతన రకాలు
కంచి * ఆరణి * ధర్మవరం * బెంగుళూరు * బనారస్
చీరెలు
గద్వాల్ మరియు పోచంపల్లి చేనేత చీరలు
బాంబే మిల్ ప్రింటెడ్ చీరలు
పురుషులకు
టెరీన్ మరియు టెరికాటన్
సూటింగులు - షర్టింగులు
అన్నిరకాల మిల్లు వస్త్రాలు లభించును
నీలకంఠం నర్సిములు
(సిల్కు మరియు హోంస్పూన్ కాత్ మర్చెంట్లు)
సులాన్ బజార్, కోఠి, హైదరాబాదు ఫోన్: 41907
B.A.P.

ఇది కలకాదు, మాయకాదు!
యథార్థమే!
ఫ్యాన్సీగా ఉండేవి!...విచిత్రమైనవి...!
వేలకొలదీ వస్త్రాలు
* బాండ్స్ * లిబర్టీ
* ఆర్మోర్ * కేపిటాన్
షర్టులు - బుష్-షర్టులు
రేమాండ్స్ * బాండ్స్ * బిన్నీ * జోజియాక్
అధునాతన స్లాక్సులు మరియు రేషమ్ బైల్ వారి టైలు
ఇంకా!
పిన్నలు ధరించే
బాబాసూట్లు * ఫ్రాకులు
మరియు లెక్కలేనన్ని ఫ్యాన్సీరకాలు!
దసరా, దీపావళిలకు ప్రత్యేకంగా అర్థరు చేయబడినవి
బాంబేస్వదేశీస్టోర్సు
లిమిటెడ్
BOMBAY SWADESHI
మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్
షోరూమ్ నం. 1 ఫోను: 72864,
" 2 ఫోను: 73617.
(A.A.)

సిరిసిల్ల సమితిలో 41 ఎకరాల్లో ప్రతిప్రదర్శనాక్షేత్రాలు

(ఆంధ్రభూమి విలేకరి)

సిరిసిల్ల, అక్టోబర్ 11

సిరిసిల్ల వంటాయతి సమితి వ్యవసాయ పశుపోషణ స్థాయీ సంఘ సమావేశం గత నెల 27న జరిగింది

సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ వి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు

జగిత్యాల సర్పంచు శ్రీ ఆకిరెడ్డి, బద్దనపల్లి సర్పంచు యం. గోపాలరావు, తాడూరు సర్పంచు శ్రీ వి నర్సింహారావు సమావేశానికి హాజరయ్యారు

41 ఎకరాలో డిహార్డ్‌మెంట్‌కు సంబంధించిన ప్రతిప్రదర్శనా క్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సమావేశంలో అంగీకరించారు

ఈ సంవత్సర కాలంలో 800 ఎకరాలో పతిసాగు చేయవలసిఉండగా వర్షాభావ పరిస్థితులవలన 150 ఎకరాల్లో మాత్రమే సాగుచేయబడినట్లు సిరిసిల్ల బి డి ఓ శ్రీ జి రామచంద్రరావు సభ్యులకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు

